# చింకిచాప



**పొట్లూరి సుబ్రహ్మణ్యం**

అది మధ్యాహ్న సమయమయినా ఆకాశాన మబ్బులు కమ్మటంతో వాతావరణం చల్లగా ఉంది సన్నగా వర్షం తుంపరులు పడుతున్నాయి

ముసలిది తన సత్తుగిన్నెలోని గంజినీళ్ళతో కలసిన అన్నాన్ని ఒకసారి తృప్తిగా చూసుకొని, ఆకులో ఉన్న పచ్చడ్ని ప్రక్కనే పెట్టుకొంది అది ఎవరో ఒక మహాతల్లి దయతలచి పెట్టింది

తన నివాసము వరకు పోలేని ముసలిది ఒక ఇంటిముందు వీధిలో కూర్చొని సత్తుగిన్నెలోని గంజిని ఆనందంగా త్రాగుతూ ఆకులోని పచ్చడ్ని నంజుకొంది

వర్షం ఇంకొద్దిగా ఎక్కువయింది ఇళ్ళకు పరుగెడుతున్న పిల్లలు 'పిచ్చిదిరోయ్ పిచ్చిది' అంటూ అరవసాగారు అదే ఇంకో సమయంలో అయితే పైన రాళ్ళుకూడా విసిరేస్తారు. వీటన్నిటికీ అతీతంగా నవ్వుకొంటుంది ముసలిది

ఎండిపోయిన చెట్టులోకి అకస్మాత్తుగా జీవం వచ్చినట్లు ముసలిదాని ఒంట్లోకి జవసత్త్వాలు ఒక్కసారిగా వచ్చాయి. నిటారుగా లేచి నిలబడింది అస్తిపంజరం లాంటి తన శరీరాన్ని కదలించి, అడుగుకొక అంగగా నడుస్తూ బోడి సత్రంవైపు బయలుదేరింది

బోడిసత్రం బైరాగులకు, అడుక్కొనే బిచ్చగాళ్ళకు నివాసం ఆ పాడుపడిన సత్రంలో బైరాగులది ప్రథమస్థానమయితే, తరువాతి స్థానం కుంటివాళ్ళది గుడ్డివాళ్ళకు ముసలివాళ్ళకు స్థానం బయటే

వర్షాకాలంలో బైరాగులు దయతలిస్తేనే గుడ్డివాళ్ళకు, ముసలి బిచ్చవాళ్ళకు లోపలస్థానం లేదంటే దారినపోయే ఏ దానయ్యో వీరిని చూడడం తటస్థిస్తే వర్షంలో తడుస్తున్నవారి పరిస్థితికి జాలిపడి, బైరాగుల్ని తిట్టి లోపల ప్రవేశం కల్పిస్తాడు

ముసలిది తడిసి ముద్దయింది దాని మనసులో ఒకటే ఆలోచన చింకిచాప, పాత గుడ్డల మూట కళ్ళలో మెదలుతూ ఉన్నాయి అదే ఆ మనిషి యావదాస్తి ఎండాకాలం కదాని సత్రం వరండాలో ఒకప్రక్క తనచాప, గుడ్డల మూట పెట్టుకొంది పేరుకు వరండా అనేగాని దానికి పైకప్పులేదు వర్షంవస్తే అంతా జలమయమే ఈ వర్షానికి తన వస్తువులు అక్కడ ఉన్నాయో, లేక ఎటైనా కొట్టుకు పోయాయో అనేది ముసలిదాని భయం

ముసలిది సత్రం చేరేసరికి వర్షం పూర్తిగా తగ్గిపోయింది ముసలిది ఒకరాయిని తట్టుకొని పడబోయి సత్రంగోడ ఆసరాగా నిలద్రొక్కుకొని నిలబడింది సత్రంగోడ ఒకప్పుడు అంటే

బాగున్న రోజుల్లో ఆరడుగుల ఎత్తు ఉండేది ప్రస్తుతం అక్కడక్కడా కూలిపోయిన గోడలతో వీధి కనిపిస్తూ ఉంది

ముసలిది ఆత్రంగా వరండాలో చూసింది తన చింకిచాప, గుడ్డల మూట లేవు గుండె పగిలింది అప్పటికే సత్రం చేరుకొని తమ వస్తువుల్ని లోపల పెట్టుకొన్న సత్రం వాసులు ముసలిదాన్ని జాలిగా చూసారు.

అందర్నీ ఒకసారి ఎగాదిగా చూసి ''ఏటే పుల్లీ నాచాప,గుడ్డలమూట ఏడపెట్టినావే'' అనడిగింది తన ప్రక్కనే పడుకొనే కుంటి పుల్లమ్మని

''నాకేటి తెలియదే పెద్దమ్మా నాను నా సాప, గుడ్డలమూట తీస్కొని లోనకెడితిని ''

''ఏట్రా నాగా నువ్వయినా సూసినవా'' అంది తనకావల ప్రక్కస్థానంలో పడుకొనే ఒంటి కన్ను ముసలి నాగడ్ని అక్కడ ఆడ, మగా భేదం లేదు ఒకసారి తను స్థానాల్ని కేటాయించుకొన్నారంటే ఎప్పుడూ అక్కడే పడుకొంటూంటారు నాగడు ఎక్కడో ఏరి తెచ్చుకొన్న బీడిని ఆప్యాయంగా ప్రక్కనున్న కుంటి గురవయ్య చుట్టముక్కతో ముట్టించుకొన్నాడు తరువాత నెమ్మదిగా పొగపీలుస్తూ అందులోని ఆనందాన్ని అనుభవించసాగాడు ''ఒరే చెవిటోడా! ముసల్దాని గుడ్డలమూట, సింకి సాపనుంట సూసినావా! అడగతుండాది ''

''ఏటే నీ సాపా! మూటా నాను సూసానే నానొచ్చేతలికి అంతా ఎవరికి వోళ్ళు లోపల సేరుకొన్నారే నీ గుడ్డలమూట, సింకిసాప ఆడనే ఉన్నాయి నాయి నేను ఎతకెళ్ళినా ఏటి ఇప్పళ్లేవా'' అడిగాడు

ముసలిదాని తల గిర్రున తిరిగింది 'ఒరే నాయి కూడా లోపల పెట్ట కూడదట్రా' అనబోయి తమాయించుకొంది. తమలో అంత ఐక్యతలేదు అడుక్కొనే దాంట్లో ఎంత పోటీ. నిన్న తిండి దొరక్క పుల్లికి సంబంధించిన వీధిలో తను అడుక్కొన్నదని దానికి కోపం అడుక్కొన్న దాంట్లో మిగిల్చి డబ్బులు ఇవ్వలేదని చెవిటి నాగడికి కోపం ఇక తనకు ఎవరు సహాయం చేస్తారు

ముసలిదానికి దిక్కుతోయడంలేదు లోపల సత్రమంతా వెతకింది ఎక్కడా అవి కనిపించలేదు. కడుపు మండింది గుండె చెఱువయ్యింది. సత్రం చుట్టూ తిరిగి తిరిగి చూసింది. కాని ఫలితంలేదు ఇదంతా చూ స్తు న్న సత్రం మనుషులకు తమాషాగా ఉంది.

ఇక వెతకటానికి ఊరుమీద పడింది వీధి వీధి గాలిస్తూ ఉన్నది. ఆశ నిరాశల సంగమంలా ఉచ్ఛ్వాస విశ్వాసలు దీర్ఘంగా ఉన్నాయి. కాటికి కాళ్ళు చాపుకున్న ముసలివాడు ఇంకో వందేళ్ళు బ్రతికాలని ఆశపడ్డట్టు గాలిస్తూ ఉంది. ఇంతకీ ఆ నిధి అటూ ఇటూ అంచులు చిరిగిపోయిన చింకిచాప, చిరుగులతో నిండిన రెండు చీరలు, పది పాతగుడ్డలు కలిపికట్టిన చిన్న మూట

ఊళ్ళోని వీధులన్నీ తిరగడం పూర్తయి, చివరకు వెతుక్కుంటూ ఊరవతలకి పోయింది 'పిచ్చిదిరోయ్ పిచ్చిది.' పశువుల కా ప ర్లు ఈలలువేస్తూ చప్పట్లు చరిచారు ముసలిదానికివేమీ పట్టలేదు తన కార్యక్రమంలో తను నిమగ్నమయి ఉంది

ముసలిదాని ముఖాన విషాద ఛా య లు ముసురుకొంటున్నాయి తన సంపదమీద ఆశ వదలుకొంది. చింకిచాప ఆమెకు హంస తూలికా తల్పం అయితే, పాత చీరలు చీన చీనాంబరాలు 'రాత్రిరికి దేనిమీద తొంగొనేది ? కట్టుకోడానికి పాతకోక ఓరు ఇస్తరు ?? ఇయిలేకుండా దినాలు దినాలు ఎట్ల గడస్తయి ???' ఇవీ ముసలిదాని ఆలోచనలు

కాళ్ళు తేలిపోతూఉంటే ఒక చింతచెట్టుకు ఆనుకొంది ఆనుకొన్నది నిలబడే శక్తిలేక అలాగే మెల్లగా క్రిందికి జారి చెట్టు మొదట్లో కూలబడింది ఎదురుగా చూసిన ముసలిదానికి గుండె ఆగినట్లయ్యింది

ఎదురుగాఉన్న ఇంకో పెద్ద చింతచెట్టు మొదట్లో తన చింకిచాపను పరచుకొని దానిమీద తన గుడ్డలమూటను గోళ్ళతో పెరికి ఊడతీసి దాన్ని వెచ్చగా పడక చేసుకొని పడుకొనిఉంది, ఒక కుక్క తన పిల్లలతో. దాని పిల్లలు తల్లి రొమ్ముకొసం వెతుక్కొంటున్నాయి ఆ కుక్క పిల్లల్నివేసి రెండు గంటలుకూడా అయినట్లు లేదు. అవి సరిగా కళ్ళుకూడా తె ర వ లే దు అత్తను తరిమి ఆ సొమ్ము అల్లుడు అనుభవించినట్లు దర్జాగా పడుకొనిఉన్న కుక్కను చూడగానే ముసలిదాని కళ్ళు తీక్షణంగా మారాయి

ముసలిది కుక్కవైపు క్రోధంగా చూసింది తనను ఇంతపనిచేసి, తన వస్తువుల్ని దొంగతనంగా తెచ్చి అంతటితో ఆగక దాన్ని పక్క జేసుకొని హాయిగా పడుకొని ఉంది కుక్క జాలినిండిన కళ్ళతో దీనంగా చూసింది తననూ తన బిడ్డల్ని ఈ చలినుంచి రక్షించమని ప్రాధేయపడుతున్నట్లున్నాయా చూపులు కు క్క ను తరిమే ఓపికలేక అలాగే కూర్చున్న ముసలిదానికి, దాని దైన్యమైన చూపులు, దాని పిల్లల అమాయకత్వం ఏవేవో జ్ఞాపకాలను అలలు అలలుగా తెప్పించాయి


* * *


ఆ వూర్లో రాఘవరెడ్డి మోతుబరి రైతు యాభై ఎకరాల పొలం, రెండంతస్థుల భవనం ఆయన ఆస్తి ఆయన సహృదయుడు పెద్ద మనిషి ఆయన భార్య అనసూయమ్మ భర్తకు తగ్గ ఇల్లాలు. ఇంటి పెత్తనమంతా ఆమెదే వారికి ఇద్దరు కొడుకులు సంతానం పెద్ద కొడుకు నారాయణరెడ్డికి ముగ్గురు పిల్లలు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు చిన్న కొడుకు జయరామరెడ్డికి రెండేళ్ళ క్రితమే వివాహమయింది, అతనికి ఒక కూతురు మహాలక్ష్మి అవతారాల్లా ఉన్న ఇద్దరు కోడళ్ళూ అత్తగారి మాటంటే జవదాటరు అనసూయమ్మకు కోడళ్ళంటే అంత అభిమానమూ ఉంది

ఇక పిల్లలు నాయనమ్మను క్షణం వదిలి పెట్టరు అనసూయమ్మ ఇద్దరు కొడుకులు రత్నాలు. రామలక్ష్మణుల్లా కలసిమెలసిఉంటారు తల్లిదండ్రులంటే వాళ్ళకెంతో గౌరవం ఇద్దరు కొడుకులు ఎదిగివచ్చిన తర్వాత తండ్రిని సేద్యంలో జోక్యం కలిగించుకోనీలేదు ఆయన కృష్ణా! రామా! అనుకొంటూ విశ్రాంతి తీసుకొంటూంటాడు ఊళ్ళో పెద్దగా చలామణి అవుతూ అందరికీ తగిన సలహాలు చెబుతూంటాడు

ఏది ఏమయినా అందరూ ఇంటి బాధ్యత అనసూయమ్మకే వదిలివేసారు జమా ఖర్చులతో సహా అన్నీ ఆమే చూసుకొంటుంది ఇంట్లో వాళ్ళ జబ్బులు, పిల్లలచదువు ఆర్థికవిషయాలు అవసరమైన సలహాలు అన్నీ ఆమే.

అనసూయమ్మ రాత్రుళ్ళు ఆరుబయట






మంచంమీద పడుకొని ఆకాశంలోకి చూస్తూ తన కుటుంబం గురించి ఆలోచిస్తూ ఉంటుంది ముత్యాల్లాంటి బిడ్డలు రత్నాల్లాంటి మనవలు తన కనుసన్నలలో మెదిలే కోడళ్ళు ధర్మరాజు లాంటి భర్త ఇక తనకేం లోటు? 'నా సంసారాన్ని ఇలాగే ఏ కష్టాలు లేకుండా గడిచి పోయేట్లు చేయి స్వామీ' అని దేవుడికి మొక్కు కుంటుంది

అయితే అనసూయమ్మ పచ్చని జీవితంలో ఆ సంఘటన మరపురానిది

చిన్నగా మొదలైన వర్షం మధ్యాహ్నమయ్యే సరికి తీవ్రమయిన వర్షంగా పరిణమించింది పనిలోకి వెళ్ళిన నారాయణరెడ్డి ఇక వీలుగాక కూలీలను పంపించివేసి ఇంటికి చేరుకొన్నాడు రాఘవరెడ్డి వెచ్చగా దుప్పటి కప్పుకొని వరండా లోని కుర్చీలో కూర్చొని చుట్ట పీలుస్తూ ఏక ధారగా కురిసే వర్షాన్ని తదేకధ్యానంతో చూస్తున్నాడు

''అత్తయ్యా! అందర్నీ భోజనానికిపిలువు వడ్డించేస్తాం'' అంది పెద్ద కోడలు

వంట ఇంట్లో పీటలు వేసి వడ్డించడానికి అన్ని ఏర్పాట్లలో మునిగిపోయారు ఇద్దరు కోడళ్ళు తరువాత రాఘవరెడ్డి, నారాయణరెడ్డి భోజనానికి లేచారు నీళ్ళలో పడవలు వేసి ఆనందిస్తున్న పిల్లలు ఆట ముగించి భోజనానికి పరుగెత్తారు

''నువ్వూ కూర్చో అమ్మా'' అంది అనసూయమ్మ పెద్దకోడలు నుద్దేశించి

''నేనూ మీతోపాటు తింటాలే అత్తయ్యా'' అంది పెద్దకోడలు నిర్మల

''విజయా, నేనూ తరువాత తింటాంలే అమ్మా నువ్వు కూర్చో''

అత్తగారి బలవంతంమీద భోజనానికి కూర్చుంది నిర్మల

## చింకి చాప

''చిన్నబ్బాయి ఇంకా రాలేదే'' దిగులుగా అంది అనసూయమ్మ

''వాడికేం భయం లేదు లేవే ఈ బస్సుకు వస్తాడు'' అన్నాడు రాఘవరెడ్డి

''అవునమ్మా ఇప్పుడు ఒంటిగంట బస్సుందిగా దాంట్లో ఒస్తాడ్లే'' అన్నాడు నారాయణరెడ్డి తండ్రికి మద్దత్తుగా

అయినా అనసూయమ్మకు భయంగానే ఉంది. కారణం భర్త చెప్పిన వార్త ఉదయం రేడియోలో చెప్పారట ఇరవైనాలుగు గంటల్లో భారీవర్షం ఉంటుందని అది పెనుతుఫానుగా కూడా మారవచ్చని

'ఈయనేమిటి ఇంకా రాలేదు'' అని దిగులుపడుతూ ఉంది విజయ

అందరూ భోజనాలు ముగించారు. అనసూయమ్మ, ఆమె చిన్నకోడలు విజయ మాత్రం, పనిమీద పట్టణం వెళ్ళిన జయరామిరెడ్డి రాకకోసం ఎదురు చూస్తున్నారు కాని అతను వీళ్ళనుకొన్నట్లు ఒంటిగంట బస్సులో రాలేదు

సాయంత్రం మూడు దాటుతుండగా ఆ జడివానలోనే తడుస్తూ వచ్చాడు జయరామిరెడ్డి తలలోంచి నీళ్ళు కారుతున్నాయి అతను తలార్చుకొని, వళ్ళు తుడుచుకొనేలోగా కూరలన్నీ వెచ్చబెట్టారు అన్నం మళ్ళీ వండారు తరువాత ముగ్గురూ భోజనాలు కావించారు

వీళ్ళు భోజనాలు పూర్తి చేసేసరికి వర్షం తగ్గుముఖం పట్టింది ఇంతటితో వర్షం ఆగిపోయింది కదాని అంతా సంతోషించారు పూరిళ్ళలో ఉన్నవాళ్ళు ఇండ్లలోంచి బయటికి వచ్చి ఊడిపోయిన తాటి ఆకుల్ని చూరుల్లో దోపుకొంటూ, కూలిపోయిన గోడల్ని చూసి దుఃఖిస్తున్నారు

మెల్లిగా ప్రారంభమైన గాలి కొద్ది సేపటికి ప్రభంజనంగా వీచడం మొదలు పెట్టింది మళ్ళీ వర్షం మొదలయింది గాలి కాస్తా తుఫానుగా మారింది పొద్దు క్రుంకి పోయింది చుట్టూ ముసురుకొన్న చీకట్లు చూస్తూంటే అందరి గుండెల్లోనూ భయం పొడిసూపింది కారణం సముద్రానికి దగ్గర్లోనే ఉంది తమ ఊరు తుఫానుకు తమ ఇళ్ళు, వాకిళ్ళు కొట్టుకుపోతే ఎలా బ్రతకాలి? అనేది వాళ్ళను వేధించే ప్రశ్న

పూరిళ్ళలోను, పెంకుటిళ్ళలో ఉన్నవాళ్ళు ఆ కటిక చీకట్లోనే సురక్షిత ప్రాంతానికి బయలుదేరారు, దేవుడికి చేతులెత్తి నమస్కారాలు పెడుతూ ఇలాంటి సమయాలలో వాళ్ళని ఆదుకొనేది రాఘవరెడ్డి మేడ

గర్భవతులు, బాలింతలు వళ్ళంతా దుప్పట్లు చుట్టుకొని ఒకవైపు ఏడుస్తూనే పడుతూ లేస్తూ నడుస్తున్నారు కొంతమంది లాక్కొంటున్న పశువులగాటి పలుపులువిప్పి వదలివేసారు చిన్న పిల్లల్ని ఎత్తుకొని కొంతమంది, ముసలివాళ్ళను భుజాన వేసుకొని కొంతమంది రాఘవరెడ్డి ఇంటివైపు ఎరుగులు పెడుతున్నారు

తమను ఈ ఆపదనుంచి తప్పించమని ఎవరికి వాళ్ళు దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు కాని ప్రకృతి వాళ్ళ మాటలను పెడచెవిన పెట్టింది ఝుం ఝుం మారుతంతో చెవులు మారుమ్రోగిపోగింది రాఘవరెడ్డి మేడ ఊళ్ళోని జనంతో క్రిక్కిరిసి ఉంది పిల్లల కేకలతో, ఆడవాళ్ళ రోదనలతో, మగవాళ్ళ చర్చలతో కలగాపులగంగా తయారైంది

### గవదవాపు వైరస్‌తో కాన్సరు చికిత్స

గవదవాపు ఒక వైరస్ వ్యాధి కొన్ని రకాల వైరస్ క్రిముల వలన ఈ వ్యాధి సోకుతుంది అయితే ఈ క్రిములతో కాన్సరుకు చికిత్స చేయవచ్చునని జపాను డాక్టర్లు నిరూపించారు. వీటిని రోగనిరోధక చికిత్సలు అని అంటారు ఇందులో రెండు దశలున్నాయి మొదటి దశలో ఈ క్రిములను రోగి శరీరంలోకి కొద్ది మోతాదులో ఇంజక్షన్ల రూపంలో పంపుతారు రెండు వారాలు విరామం ఉండే విధంగా రెండు ఇంజక్షన్లను ఇస్తారు రెండవదశలో, కాన్సరును నిర్మూలించగల టి–కణాలు, బి–కణాలు ఉత్పత్తి కాబోయే ముందు ఈ క్రిములను భారీగా శరీరంలోకి పంపుతారు ఈ రకం చికిత్సతో అయిదుగురిలో అండాశయ కాన్సరును, మరో అయిదుగురిలో మూత్రాశయ కాన్సరును నయం చేసినట్లు వీరు తెలియ చేశారు.

ఎవరు ఎలా ఉన్నారని రాఘవరెడ్డి అందర్నీ పరామర్శిస్తున్నాడు. అనసూయమ్మ చిన్న బిడ్డల్ని సముదాయిస్తూ, గర్భవతులకూ,బాలింతలకూ జాగ్రత్తలు చెబుతూ ఉంది అందరి గుండెల్లోనూ భయం తాండవిస్తూ ఉంది.

ఇంతలో బయట క్రింద మెట్టువరకూ ఉన్న నీళ్ళు పైకుబికాయి. పై మెట్టుమీద నుంచి వరండాను తాకాయి ఆ మెరుపు వెలుగులో చూస్తున్న వాళ్ళ గుండెలు ఝల్లుమన్నాయి అవి వర్షపు నీళ్ళులాలేవు ఎవడో వంగి కొద్దిగా నీళ్ళు నోట్లో పోసుకున్నాడు నీళ్ళు ఉప్పగా ఉన్నాయి

"సముద్రం పొంగిందిరో" పెద్దగా అరిచాడు

ఆ కేక అందరికీ చావు కేకలా వినిపించింది. ఎక్కడివాళ్ళక్కడే బిర్రబిగుసుకుపోయారు సముద్రం పొంగడమా! ఓర్నాయనో అనుకొన్నారు. అందరూ రెండవ అంతస్తు చేరుకున్నారు రాఘవరెడ్డి, ఆయన ఇద్దరు కొడుకులూ క్రిందనే ఉండి, టార్చిలైట్లు వెలిగించి కొందరి సాయంతో ముఖ్యమైన వస్తువులను పైకి చేరవేస్తున్నారు క్రమేణా క్రింది అంతస్తు అంతా నీటితో నిండిపోయింది

తరువాత రెండో అంతస్తులోకూడా నీరు చేరడంతో ఆంతా మేడ పైభాగాన చేరారు. పైన్నుంచి పడే వర్షం, ఈదురుగాలి, కటిక చీకటి ఏమీ తోచడంలేదు. కోడళ్ళిద్దర్నీ, చిన్న పిల్లల్నీ ప్రక్కనే పెట్టుకొని దుప్పటి కప్పుకొని ఉంది అనసూయమ్మ. ఆమె, తను ఎవరికి ఏం అపకారం చేసిందా? అని ఆలోచిస్తూ ఉంది భర్త, ఇద్దరు కొడుకులు ఎక్కడ ఉన్నారో ఆమెకు తెలియదు మేడమీద ఉన్న అందరూ ప్రాణాలమీద ఆశ గోల్పోయి ఉన్నారు రెండవ అంతస్తులో ఏదో వస్తువులు కోసం పోయిన రాఘవరెడ్డి, అతని ఇద్దరు కొడుకులు పైకి రాలేదు రెండవ అంతస్తు పూర్తిగా నిండిపోయింది. తరువాత గోడ చేపట్టువరకు నీళ్ళు ఉబికి అంతా సమతలంగా కనిపిస్తూ ఉంది.

ఒకే పెద్ద దుప్పట్లో అనసూయమ్మకు ఆవైపు, ఈవైపు చెరొక బిడ్డను ఎత్తుకొని నిలబడి ఉన్నారు ఇద్దరు కోడళ్ళూ పన్నెండేండ్ల వాడు, పద్నాలుగేళ్ళవాడు ఆమె ముందు నిలబడి ఉన్నారు. వాళ్ళ నడుములకు పైగా నీళ్ళు వచ్చి ఉన్నాయి

"అత్తయ్యా! మావగారూ, బావా, ఆయనా క్రిందికి వెళ్ళారు. ఎక్కడ ఉన్నారో ఏమో? చివరకు ఏమవుతుందో?" అంది ఏడుస్తూ చిన్న కోడలు.

"ఇంకేమవుతుంది విజయా. మనకిక చావే శరణ్యం చచ్చే క్షణంలోనయినా ఆయన్నొకసారి చూస్తే మంచిది" వెక్కి వెక్కి ఏడ్చింది పెద్ద కోడలు నిర్మల

## అహంభావం !

నా మనసు
అద్దం లాంటిది
అద్దంలో అందానికి
మైమఱచినట్లు,
నా మనసు
జ్ఞానజ్యోతులతో
వెలిగిపోతోంది
కానీ, అంతలోనే
మైకంలో అద్దం
చేజారి చెడింది,
నా మనసులో
అహంభావం ఆవరించి
నా జీవితాన్నే
నాశనం చేసింది

— కొండవలస శ్రీనివాసరావు

అనసూయమ్మ కారే కన్నీటిని తుడుచుకోకనే "అలా అనకండమ్మా ఇకనయినా ముంపు తగ్గుతుందేమో చూద్దాం నాబంగారు మనవళ్ళ ముఖం చూసి నా దేవుడికి జాలి కలక్కపోదు" అంటూ తన ఒళ్ళో ఒదిగి నిలబడి ఉన్న ఇద్దరి బుగ్గలు నిమిరింది. వాళ్ళు కొయ్య బొమ్మల్లా అచేతనంగా నిలబడి ఉన్నారు

ఇద్దరు కోడళ్ళు ఎత్తుకొని ఉన్న ఇద్దరు చిన్న పిల్లలు ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి పోయి ఉన్నారు

"అత్తయ్యా! ఇక మనకు చావు తప్పదు ఎంత ఆనందంగా బ్రతికాము చివరకు ఎలా చావాల్సి వచ్చింది నేను చచ్చినా ఫరవాలేదు ఆయనా ఆయన పిల్లలూ బ్రతికితే చాలు ఏ లోకంలో ఉన్నా నేను అది చూసి ఆనందిస్తాను!!" దుఃఖంతో పూడుకుపోయినగొంతుతో అంది పెద్ద కోడలు


"అంతే అక్కా అంతే. వాళ్ళకోసం మనం ఎంత కష్టపడయినా పిల్లల్ని బ్రతికించుకోవాలి ఆ ప్రేమ, ఆదరణా మనం మరచిపోగలమా మామగారు సాక్షాత్తు దేవుడు అత్తగారు సాక్షాత్తు లక్ష్మీదేవి ఓర్వలేని దేవుడు మన అదృష్టాన్ని కూలదోసాడు." బిగ్గరగా ఏడ్చింది నిర్మల కూడా పెద్దగా రోదించింది అనసూయమ్మ ఏడుపుకు అతీతంగా ఉంది

"అత్తయ్యా నా బిడ్డలు, నా కళ్ళముందే చచ్చిపోతున్నారు వాళ్ళను రక్షించు అత్తయ్యా వాళ్ళ ప్రాణాలు నా కళ్ళముందు పోతుంటే చూడలేను "

అనసూయమ్మ ఏం చేయగలదు? కోడళ్ళ మాటలకు అప్పటివరకూ ఆమె ఉగ్గపట్టుకొన్న దుఃఖం ఒక్కసారిగా కట్టలు తెంచుకొని ప్రవహించింది మనవళ్ళ తలలు స్పర్శిస్తూ బిగ్గరగా ఏడ్చింది ఇంతలో ఆరడుగుల ఎత్తుతో వచ్చిన ఒక పెద్ద అల అందర్నీ ఈడ్చుకొట్టింది. అంతా హా హా కారాలు చేస్తూ ఉప్పెనలో మునిగిపోయారు


అనసూయమ్మ మేడమీదనుంచి అగాధంలో పడిపోయింది ఆ పడటంలో ఆమె చేతికేదో గట్టిగా తగిలింది. దాన్నలాగే పట్టుకొంది నీటిలో మునిగిన అనసూయమ్మ పైకి తేలింది అదొక పెద్ద కొయ్యదుంగ. ప్రాణాలమీద ఆశతో ఎలాగో ఆ దుంగమీద కూర్చొని దాన్ని పట్టుకొంది. అది అలా ఎంత దూరం ప్రయాణించిందో తెలియదు ఒకచోట చెట్టుకొమ్మల్లో ఇరుక్కుపోయింది. అనసూయమ్మ మతి చెడిన దానిలా అలాగే ఆ రాత్రంతా కూర్చొంది ఉప్పెన పోయి క్రమేణా నీరు తగ్గసాగింది

తెల్లవారేసరికి నీరు పూర్తిగా తగ్గిపోయింది ఒక పెద్ద మర్రిచెట్టు శిఖరాగ్రంలో



# ధర్మపథం

—బులుసు వేంకటరమణయ్య



## దేవుని తోడ్పాటు

సాధారణంగా మంచి రూపం ఉన్నచోట మంచి గుణాలే ఉంటాయి. ఈ అభిప్రాయం పురాతన కాలంనుంచీ ఉన్నది ఎక్కడో తప్పిపోతే తప్పిపోవచ్చునేమోగాని, మూడు వంతులు తప్పిపోదు వికారరూపం గలవారి బుద్ధి వక్రంగానే ఉంటుందట! ఆ విధంగానే మంచి సంకల్పం ఉన్నవారికి భగవంతుడు చిక్కులను తప్పించడానికి తోడ్పడుతూ ఉంటాడు చెడ్డతలపు గలవారి ప్రయత్నం సాగనివ్వడు

పాండ్యదేశ రాజధాని అయిన మధురా నగరంలో మాణిక్యవల్లి అనే వేశ్య ఉండేది ఆమెకు ఇద్దరు కుమార్తెలు. జన్మాంతర వాసనవల్ల వారిద్దరికి గాఢమైన శివభక్తి ఉండినది నిత్యమూ శివాలయానికి వెళ్లి దేవదర్శనం చేసుకుంటేనేగాని భోజనం చేసేవారు కారు. వారు పెరిగి పెద్దవారయిన తర్వాత తల్లి వారిద్దరినీ వేశ్యావృత్తిలో దింపడానికి ప్రయత్నించింది ఆ వృత్తివల్ల ఎక్కువగా ధనం సంపాదించవచ్చుననీ, విలువైన నగలు ఎక్కువగా చేయించుకోవచ్చుననీ ఆమె ఎంతో బోధించింది తల్లి మాట వారు వినలేదు పరమేశ్వరుడు తప్ప మరో ప్రపంచమే తమకు లేదన్నారు. అయినా తల్లి తన అభిప్రాయాన్ని మార్చుకోలేదు

ఇక, అక్కడవుంటే తల్లి నిర్బంధం ఎక్కువ అవుతుందని భయపడి అక్కచెల్లెళ్లిద్దరూ ఆ వూరు విడిచి, దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తి క్షేత్రానికి పోయి అక్కడే దేవుని సేవిస్తూ ఉండదలిచారు డబ్బు కొరత లేదు కావలసినన్ని విలువైన నగలున్నాయి అవి అమ్ముకొని కాలం గడపవచ్చునని అనుకొన్నారు కాని, అక్కడికి వెళ్లడమెలాగు? చాలా దూరంలో ఆ క్షేత్రం ఉన్నది. తమకా దారి తెలియదు వాళ్లు ఆలోచనలో పడ్డారు ఇదంతా ఇద్దరు దొంగలు కనిపెట్టారు తాము జంగం వేషాలు ధరించి, శ్రీకాళహస్తికి పోతున్నామని వాళ్లకు తెలియజేశారు "మమ్మల్ని భద్రంగా తీసుకువెళ్లగలరా?" అని అడుగగా "తప్పక తీసుకువెళ్లగల"మని మిక్కిలి నమ్మకం కలిగేటట్లు చెప్పారు తల్లికి తెలియకుండా ఆ కన్యలిద్దరూ, ఆ మోసపు జంగములవెంట జంగము రాండ్ర వేషాలతో వెళ్లారు మజిలీలలో ఏ రాత్రి సమయంలోనో, లేదా అడవిలోనో ఆ కన్యలను చంపి, వారివద్దనున్న నగలు తీసికొనిపోవాలని ఆ దొంగలు నిశ్చయించారు ఈ చోరుల ప్రయత్నం మహేశ్వరునికి తెలియును. అందువల్ల ప్రతి రాత్రీ, జంగం వేషంలోనో, శివభక్తుని వేషంలోనే వీరు బస చేసే చోటికి వస్తూ, వీరికి శైవధర్మాలు బోధిస్తూ, రాత్రివేళల వీరి సంకల్పానికి ఆటంకం కలిగించేవాడు. అడవుల్లో ప్రయాణం చేసేటప్పుడు, రాజు సైన్యంతోను, వర్తకులు తమ సామాన్లతోనూ, గొల్లలు తమ పశువులతోనూ ప్రయాణం చేస్తున్నట్లు దొంగలకు కనపరిచేవాడు ఇక— శ్రీకాళహస్తికి ముందున్న అడవిలో ఎలాగయినా ఈ కన్యలను చంపాలని దొంగలు నిశ్చయించారు అప్పుడు శివుడు ప్రమథగణంతో జంగమ వేషాలతో తమ మీదికి రావడం చూచి, ఆ దొంగజంగాలు భయపడి పారిపోయారు ఆ జంగాలు ఆ కన్యలను ప్రశ్నించగా, వారు తమ వృత్తాంతాన్ని వివరంగా చెప్పారు దొంగజంగాలను నమ్మకూడదని చెప్పి, వారు ఆ యిద్దరినీ భద్రంగా ఆ క్షేత్రం చేర్చి, వెంటనే మాయమయ్యారు అప్పుడు ఆ కన్యలకు తెలిసింది, తమ్మి రక్షించినవాడు మహేశ్వరుడే అని భగవంతుడు ఆ విధంగానయినా తమకు దర్శనమిచ్చినందుకు వాళ్లకు ఎంతో ఆనందం కలిగింది.

మంచివాళ్లకు భగవంతుని తోడ్పాటు ఎప్పుడూ ఉంటుంది ★

కొమ్మల్లో ఇరుక్కుపోయిన ఆమె అలాగే ఉంది పైన తిరుగుతున్న హెలికాప్టర్ల సందేశాన్ని పునస్కరించుకొని రక్షక దళాలు ఆమెను క్రిందికి దించాయి.

తరువాత అనసూయమ్మ విచారించి తనవాళ్ళెవరూ మిగలలేదని తెలుసుకొంది అందరూ మట్టికొట్టుకుపోయారు. ఊరంతా శవాలే కొన్ని శవాలు గుర్తుతెలియడంలేదు మరికొన్ని శవాలు మట్టిలో కూరుకుపోయి ఉన్నాయి బ్రతికినవాళ్ళను వ్రేళ్ళమీద లెక్కపెట్టవచ్చు

ఊరంతా తుడిచిపెట్టుకుపోయింది అనసూయమ్మ భవనం నేలమట్టమైపోయింది. భూముల్లో మనిషెత్తున ఇసుకమేటలు పెట్టేసింది. 'ఇంకేముంది అంతా సర్వనాశనం' అనుకొంది అనసూయమ్మ

## చింకిచాప

నిరాశ్రయులయినవారికి ప్రభుత్వం ఇళ్ళు కట్టిస్తామని ముందుకు వచ్చింది అది ఆమెకు ఇష్టంలేదు బంధువులింటికిపోక, అక్కడే ఉండి ఆ స్మృతుల్ని మరచిపోలేక, కొంతమంది అలగాజనంతో కలసి యాచకవృత్తిలో ప్రవేశించి ఊళ్ళు పట్టుకువచ్చేసింది ఎవరితో పలకకుండా ఈ లోకంతో సంబంధం లేనట్లు ప్రవర్తించే ఆమెని చూసి ప్రజలు పిచ్చిదానిక్రింద జమకట్టేరు ఎవరు ఏమనుకొన్నా అనసూయమ్మ తన జీవితాన్ని ఇలా నెట్టుకొస్తూ ఉంది ఇరవై ఏళ్ళనుంచీ

*　　*　　*

ఆలోచనల్లోంచి తెప్పరిల్లి ఆనాటి తన సౌభాగ్యాన్ని, ఈనాటి తన దారిద్ర్యాన్ని తలచుకొని తలచుకొని దుఃఖించింది. తన కుటుంబంలోని సభ్యులంతా ఒక్కొక్కరే గుర్తుకువచ్చి కన్నీరు కార్చింది

ఎదురుగా చూసింది జాలిగా తనవైపు చూస్తూ ఉంది తల్లికుక్క కళ్ళు సరిగా కనపడని నాలుగు కుక్కపిల్లలూ 'కుయ్ కుయ్'మంటూ తల్లి చుట్టూ తిరుగుతున్నాయి

ముసలిదైన అనసూయమ్మకు తన మాట మన్నించే కోడళ్ళూ, ఎప్పుడూ తనచుట్టూ తిరిగే మనవళ్ళు, మనవరాండ్రూ గుర్తుకు వచ్చారు కళ్ళలో నీళ్ళు నిండుకున్నాయి జాలిగా కుక్కవైపు, ప్రేమగా అమాయకమైన పిల్లల వైపు చూసి లేచి నిలబడింది

తన చింకిచాపకు, పాతగుడ్డల మూటకు సరైన ప్రయోజనం చేకూరిందని ఆమె కిప్పుడు తృప్తిగా ఉంది. ఆనందంగా ఊరివైపు అడుగులు వేసింది. ●